విధుల్లోకి కొత్త టీచర్లు

నేరేడుచర్ల, అక్టోబర్ 16 : డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ముగ్గురు నూతన ఉపాధ్యాయులతో పాటు బదిలీపై వచ్చిన మరో నలుగురు ఉపాధ్యాయులు బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. కొత్త టీచర్లు రేఖ శిరిషా శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలో, బుడిగ శైలెజ బూర్గులతండా, ఎన్. అనుష సోమారం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించనున్నారు.

చిలుకూరు : ఎంఈఓ గురువయ్యకు రిపోర్ట్ చేస్తున్న కొత్త టీచర్లు

పాలకవీడు : మండలానికి మొత్తం ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లు, 20 మంది ఎస్జీటీలను కేటాయించినట్లు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంకిత భావంతో పనిచేయాలి : ఎంఈఓ సైదానాయక్

హుజూర్‌నగర్ : కొత్త ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు బుధవారం సమక్షంలో విధుల్లో చేరారు.

చిలుకూరు/తిరుమలగిరి/తుంగతుర్తి/మద్దిరాల : మండలానికి వచ్చిన నూతన ఉపాధ్యాయులకు ఎంఈఓ గురువయ్య నియామక పత్రాలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్‌మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తిరుమలగిరి మండలంలో 25 మంది ఎస్జీటీలు, 7గురు స్కూల్ అసిస్టెంట్లకు ఎంఈఓ శాంతయ్య ప్రొసిడింగ్స్ అందించారు. అదే విధంగా తుంగతుర్తి మండల కేంద్రంలో కొత్త ఉపాధ్యాయులు కొలువుదీరారు. మద్దిరాల మండలంలో కొత్త టీచర్లకు ఎంఈఓ వెంకట నారాయణ, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి నియామక పత్రాలు అందించారు.

చిలుకూరు వాసికి స్పెషల్ ఎడ్యుకేషన్‌లో జాబ్

చిలుకూరు, అక్టోబర్ 16 : డీఎస్సీ స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో చిలుకూరు గ్రామానికి చెందిన బాలెబోయిన నరేశ్ ఉద్యోగం సాధించాడు. ఈ మేరకు బుధవారం ఆయన డీఈఓ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నాడు. చింతలపాలెం మండలంలో ఉద్యోగం వచ్చినట్లుగా నరేశ్ తెలిపారు.

డీఈఓ చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న నరేశ్

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి : రవినాయక్

నేరేడుచర్ల, అక్టోబర్ 16 : ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి మూగ జీవాల ఎదుగుదలకు సహకరించాలని ఇన్‌చార్జి పశు వైద్యాధికారి రవినాయక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం, నర్సయ్య గూడెం గ్రామాల్లో మొత్తం 5 ఆవులు, 185 గేదెలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సాబేరా, ఇస్మాయిల్, విజయ్, సంపత్, స్వప్న, భాస్కర్, గోపాల మిత్రలు సైదులు, భుజంగరావు, సాయి, కృష్ణ ఉన్నారు.

నడిగూడెం : గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి అఖిల

నడిగూడెం/కోదాడ రూరల్ : నడిగూడెం మండలంలో 544 పశువులకు పశువైద్యాధికారి అఖిల టీకాలు వేశారు. పశువైద్యాధికారి రవికుమార్, పశువైద్య సిబ్బంది, కరుణాకర్‌రెడ్డి, రాహుల్, వెంకటరమణ, శ్రీను, గోపాలమిత్రులు పాల్గొన్నారు. కోదాడ పట్టణ పశు వైద్యశాలలో డాక్టర్ పి.పెంటయ్య గాలికుంటు టీకాలు వేశారు. ఉచిత టీకాలను నవంబర్ 14 వరకు కొనసాగిస్తామని తెలిపారు.

క్రీడలతో స్నేహభావం

కోదాడటౌన్, అక్టోబర్ 16 : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు షేక్ నయీమ్ అన్నారు. పట్టణంలోని మహేంద్ర యూత్ అధ్యక్షుడు లాజర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం ఆయన టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డితో కలిసి బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. నేటి యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని రాణించాలన్నారు. కార్యక్రమంలో పంది తిరుపతయ్య, కర్ల సుందర్‌బాబు, నాగరాజు, షేక్ మస్తాన్, షేక్ అలీమ్, అబ్బు పాల్గొన్నారు.

బహుమతులను అందిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నయీమ్

'ఎల్లయ్య అదృశ్యంపై విచారణ చేపట్టాలి'

చివ్వెంల, అక్టోబర్ 16 : ఇటీవల కనుమరుగైన ఎల్లయ్య ఆచూకీని పోలీసులు విచారణ చేపట్టి, తెలుపాలని మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అంబటి ఎల్లయ్య(45) 10 రోజుల క్రితం భార్య సైదమ్మతో కలిసి జిల్లా కేంద్రంలోని ఓ బ్యాంకులో వ్యవసాయ రుణం కోసం వెళ్లారు. తరువాత ఇంటికి భార్య ఒక్కతే వచ్చింది. ఎల్లయ్య ఎక్కడ? అని కుటుంబ సభ్యులు అడగ్గా.. వేరే పని ఉంది చూసుకొని వస్తాను.. నన్ను వెళ్లమని ఎల్లయ్య చెప్పినట్లు సైదమ్మ తెలిపింది. మరుసటి రోజు కూడా ఎల్లయ్య ఇంటికి రాలేదు. బంధువులు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో ఈనెల 7న స్థానిక పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా తన కుమారుడిని భార్య సైదమ్మే హత్య చేయించవచ్చని ఎల్లయ్య తల్లిదండ్రులు సుగుణమ్మ, అంజయ్య ఆరోపిస్తున్నారు. దీనికి కారణం అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో ఆమె వివాహేతర సంబంధం కొనసాగించడమేనని వారు అంటున్నారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈవిషయమై ఎస్ఐ వెంకట్‌రెడ్డిని వివరణ కోరగా.. ఫిర్యాదు చేసిన రోజు నుంచే ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

తిరుమలగిరి, అక్టోబర్ 16 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మల్టీ పర్పస్ సిబ్బంది, మంచినీటి సహాయకులకు బుధవారం శిక్షణ నిర్వహించారు. హ్యాండ్ పంప్, మోటార్ల రిపేర్, పైప్‌లైన్ లీకేజీ, నీటి నాణ్యత పరిశీలన వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయ్‌కుమార్, ఎంపీఓ భీమ్‌సింగ్, ఏఈ మహేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

ఫైనాన్స్ కావలెను
★Finance కావలెను: నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం వద్ద 4 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమిపై ఫైనాన్స్ కావలెను. ల్యాండ్ మార్ట్‌గేజ్ చేయబడును. 8341350089 / 8978645313.
NT-331786

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్గొండ.
నల్గొండ : 9182777626 | నల్గొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638

'స్పెషల్' బాదుడు

- స్పెషల్ బస్సుల పేరిట ప్రయాణికుల జేబుకు చిల్లు
- ప్రయాణికులతో వాగ్వాదం చేయొద్దని సిబ్బందికి సూచన

తిరుగు ప్రయాణంలోనూ ఆర్టీసీ అదనపు చార్జీ వసూలు

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 16 : పండుగల నేపథ్యంలో ప్రైవేటు బస్సుల్లో అధిక చార్జీలు వసూలు చేసి దోచుకోవడం చూస్తూనే ఉన్నాం. కానీ ఆర్టీసీలో కూడా స్పెషల్ బస్సుల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయాలని ఉన్నతాధికారుల నుంచి మౌలిక ఆదేశాలు జారీ ఆయ్యాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ రూట్‌లో తిరుగుతున్న బస్సులకు స్పెషల్ బోర్డులు ఏర్పాటు చేసి రూ.200కు అదనంగా మరో రూ.70 వసూలు చేయాలని సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో హైదరాబాద్ నుంచి కోదాడ వరకు వెళ్లే ప్రయాణికులపై రూ.30 నుంచి రూ.80 వరకు అధిక భారం పడుతున్నది. పండుగ ముగిసి 3 రోజులు అవుతున్నా.. స్పెషల్ బస్సుల పేరుతో వసూళ్లు చేస్తూనే ఉన్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి స్పెషల్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు.

వసూలు చేస్తున్న అధిక చార్జీలివే..

	సాధారణ చార్జి	పెరిగినది
నార్కట్ పల్లి	130	160
సూర్యాపేట(ఎక్స్ ప్రెస్)	200	270
నకిరేకల్	160	200
కోదాడ	240	310

ప్రతి బస్సుకు స్పెషల్ బోర్డు

సూర్యాపేట, కోదాడ డిపో నుంచి హైదరాబాద్ వెళ్లిన బస్సులకు తిరుగు ప్రయాణంలో కూడా స్పెషల్ బోర్డు ఏర్పాటు చేయాలని, టికెట్ ధరపై ప్రయాణించే దూరాన్ని బట్టి 0.25 అధికంగా వసూలు చేయాలని ఆర్టీసీ సిబ్బందికి అధికారులు సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో హైదరాబాద్ ఎల్‌బీ నగర్ చౌరస్తాలో బయల్దేరే ప్రతి బస్సుకు స్పెషల్ బోర్డు ఏర్పాటు చేసి అధిక చార్జీ వసూలు చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలో కూడా అదనపు భారం పడుతుండడంతో ప్రయాణికులు లబోదిబోమంటున్నారు.

తిరుగు ప్రయాణంలోనూ..

తిరుగు ప్రయాణంలో బుధవారం కూడా అధిక చార్జీ వసూలు చేశారు. ఎక్స్‌ప్రెస్ స్పెషల్ బస్సుల్లో మహిళలకు ఉచితం అంటూనే.. పురుషుల నుంచి అధిక చార్జీ వసూలు చేస్తుండడంతో మహిళలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అయితే అధిక చార్జీలు వసూలు చేస్తున్నప్పుడు ప్రయాణికుడు ప్రశ్నిస్తే వారితో వాగ్వాదానికి దిగొద్దని ఆర్టీసీ ఉన్నాతాధికారులు సిబ్బందికి సూచించడం కొసమెరుపు.



బుధవారం సూర్యాపేట నుంచి హైదరాబాద్‌కు రూ.270 వసూలు చేసిన టికెట్

జాన్‌పహాడ్ లిఫ్ట్ పైప్‌లైన్ ఏర్పాటుపై సమావేశం

- రైతుల కోరిక మేరకు ఈ నెల 18న రీసర్వే

పాలకవీడు, అక్టోబర్ 16 : జాన్‌పహాడ్ లిఫ్ట్ పైప్‌లైన్ ఏర్పాటుపై మండలం కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో బుధవారం రైతులతో ఆర్డీఓ శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెబోయిన గూడెం గ్రామ పరిధిలో కృష్ణా నదిపై ప్రభుత్వం చేపట్టిన జాన్‌పహాడ్ లిఫ్ట్ ఏర్పాటు పనుల్లో భాగంగా గుండెబోయిన గూడెం, గుండ్లపహాడ్, జాన్‌పహాడ్, బొత్తలపాలెం, కోమటికుంట (5) గ్రామాల మీదుగా 5 కిలో మీటర్ల మేర 37 ఎకరాల్లో లిఫ్ట్ పైప్‌లైన్ ఏర్పాటుకు సర్వే జరిపినట్లు పేర్కొన్నారు. నిర్ధారించిన భూముల్లో 20 మీటర్ల లోతులో పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పైప్ లైన్ ఏర్పాటు అనంతరం వెంటనే పూడ్చివేస్తామని తెలిపారు. రైతులు గతంలో మాదిరిగానే వ్యవసాయం చేసుకోవచ్చని, మార్కెట్ రేటును బట్టి నష్టపరిహారం సైతం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులందరూ దీనికి సహకరించాలని కోరారు. అనంతరం రైతుల అభిప్రాయ సేకరణ చేశారు.

మాట్లాడుచున్న ఆర్డీఓ శ్రీనివాసులు

ఈ నెల18న రీసర్వే..

ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ గతంలో ఎలాంటి సమాచారం లేకుండా సర్వే చేసి హద్దులు నిర్ణయించారన్నారు. చెప్పిన దానికంటే ఎక్కువ భూమిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పనులకు తాము పూర్తిగా సహకరిస్తామని కానీ తమ భూముల్లో రీసర్వే జరుపాలని కోరారు. దీనికి ఆర్డీఓ అంగీకరించి ఈ నెల 18న రైతుల సమక్షంలో రీసర్వే జరుపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ కమలాకర్, సీనియర్ అసిస్టెంట్ సైదా, నాయకులు గోపాల్, మోతీలాల్ పాల్గొన్నారు.

మత్తుకు బానిస కావద్దు : సీఐ రఘువీర్‌రెడ్డి

తిరుమలగిరి, అక్టోబర్ 16 : యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని నాగారం సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో బుధవారం డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీస్ కళా బృందంతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేశ్, ఏఎస్ఐ నికోలస్, కానిస్టేబుల్ హరిబాబు, కళాబృందం పాల్గొన్నారు.

మద్దిరాలలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, ప్రజలు

నడిగూడెం/ మద్దిరాల : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. మండలంలోని త్రిపురవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య, పీసీ వీరబాబు, విద్యార్థులు పాల్గొన్నారు. మద్దిరాల మండల కేంద్రలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

శ్రీనివాస్‌కు పరామర్శ

అర్వపల్లి, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ నాయకుడు మారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ సోదరి సోమగాని పుష్పలత ఇటీవల మృతి చెందగా బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు కల్లెట్లపల్లి శోభన్‌బాబు, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ సూర్యాపేటలో బుధవారం నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్, కుటుంబ సభ్యులను పరామర్శించారు.


పుష్పలత చిత్రపటానికి నివాళులరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

నేరేడుచర్ల, అక్టోబర్ 16 : మండలంలోని పెంచికల్‌దిన్న జడ్పీహెచ్ఎస్‌కు 2000 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు రూ.20వేల విలువైన ప్రింటర్‌ను బుధవారం పాఠశాలకు బహూకరించారు. హెచ్ఎం ఎల్.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో పాఠశాలకు అన్ని సౌకర్యాలు సమకూరుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.


పెంచికల్‌దిన్న పాఠశాలకు ప్రింటర్ బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

మీ సేవ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ప్రవీణ్

కోదాడటౌన్/కోదాడ రూరల్, అక్టోబర్ 16 : మీ సేవ ఆపరేటర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కోదాడ పట్టణానికి చెందిన కొదుమూరి ప్రవీణ్ ఎన్నికయ్యాడు. హైదరాబాద్‌లో జరిగిన సంఘం రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు. ప్రవీణ్ 12 ఏండ్లుగా కోదాడలో మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు.

కొదుమూరి ప్రవీణ్

ఇందిరమ్మ ఇళ్ల కమిటీపై సమావేశం

మఠంపల్లి, అక్టోబర్ 16 : మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో 29ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ బి.శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలు కాదు.. కాంగ్రెస్ కమిటీల్లా ఉన్నాయి : సీపీఎం

పాలకవీడు, అక్టోబర్ 16 : ఇండ్ల మంజూరు కోసం వేస్తున్న కమిటీలు ఇందిరమ్మ కమిటీల్లా లేవని.. కాంగ్రెస్ కమిటీల్లా ఉన్నాయని సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పేరుతో అంతర్లీనంగా కాంగ్రెస్ కమిటీలుగా మారుస్తున్నారని విమర్శించారు. కమిటీల్లో అన్ని రాజకీయ పక్షాలను చేర్చి అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.

ఎన్ఆర్ఐలు సమాజ సేవలో ముందుండాలి : ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ రూరల్, అక్టోబర్ 16 : ఎన్ఆర్ఐలు సమాజ సేవలో పాల్గొని అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే ఎన్.పద్మావతి అన్నారు. పట్టణానికి చెందిన రావెళ్ల సాయిశ్రీ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. దసరాకు కోదాడకు వచ్చిన సాయిశ్రీను బుధవారం ఎమ్మెల్యే కలిసి అభినందించారు.

అంతర్గత రోడ్లకు రూ.30 కోట్లు మంజూరు

నేరేడుచర్ల, అక్టోబర్ 16 : హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో అంతర్గత రోడ్లకు మహర్దశ చేకూరనున్నది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం రెండు నియోజకవర్గాల్లో 37.60 కిలోమీటర్ల మేర కొత్త రహదారుల నిర్మాణం కోసం రూ.40 కోట్లు నిధులు విడుదల చేస్తూ బుధవారం జీఓ జారీ చేసింది. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి రూ.25, కోదాడ నియోజకవర్గానికి రూ.15 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామీణ రోడ్లు మరమ్మతులకు నోచుకోనున్నాయి.

ఎక్సైజ్ వాహనాలకు వేలం

తుంగతుర్తి, అక్టోబర్ 16 : మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ సర్కిల్ కార్యాలయంలో సారా కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు నేడు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోకు ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

తిరుమలగిరి, అక్టోబర్ 16 : నేడు మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు ఎమ్మెల్యే మందుల సామేల్ రానున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎల్సోజు నరేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు.

జూనియర్ కళాశాలలో అడ్మిషన్లకు గడువు పొడిగింపు

తిరుమలగిరి, అక్టోబర్ 16 : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లకు గడువును ఈనెల 30 వరకు పొడిగించినట్లు ప్రిన్స్‌పాల్ రాజారామ్మోహన్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

తుంగతుర్తి, అక్టోబర్ 16 : మండల పరిధిలోని తూర్పుగూడెంలో గడ్డి మందు తాగి బుధవారం రాత్రి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తాడూరి కృష్ణయ్య(36) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కృష్ణయ్యకు అదే గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని, సదరు మహిళతో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కేసు పెట్టించారు. దీంతో కేసు పెట్టి తనను తీవ్రంగా వేధిస్తున్నారని ఆవేదన చెందిన కృష్ణయ్య.. బుధవారం తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి మందు తాగాడు. స్థానికులు గమనించి దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు.

కృష్ణయ్య (ఫైల్)

కూలీలకు పనులను గుర్తించాలి : ఏపీఓ

నూతనకల్, అక్టోబర్ 16 : ఉపాధి హామీ కూలీలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ శ్రీరాములు అన్నారు. మండల పరిధిలోని మాచనపల్లి, బిక్కుమళ్ల, పెదనెమిల, లింగంపల్లి గ్రామాల్లో బుధవారం ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా 2024-25 ఏడాదిలో నిర్వహించే పనులపై తీర్మాణం చేశారు.

హామీలను అమలు చేయాలి : సీపీఐ

నూతనకల్, అక్టోబర్ 16 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడగా.. నాయకులు రాజేశ్, సందీప్‌కుమార్, లింగయ్య, రామచంద్రయ్య, వీరుమల్లు ఉన్నారు.

21 నుంచి పోలీస్ సంస్మరణ కార్యక్రమాలు

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 16 : ఈ నెల 21 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 21న ఫ్లాగ్ డే జరుపుతామని పేర్కొన్నారు. పోలీస్ విధులు, టెక్నాలజీపై ఓపెన్ హౌజ్, రక్తదాన శిబిరం, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్యాండిల్ ర్యాలీ, సైకిల్ ర్యాలీ, థియేటర్లలో పోలీస్ ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

లఘు చిత్రాలు, ఫొటోగ్రఫీ : పోలీస్ త్యాగాలు, విధుల్లో ప్రతిభ తెలిపే విధంగా ఉండే తక్కువ నిడివి గల షార్ట్ ఫిల్మ్స్, రీసెంట్ ఫొటోస్, ఆర్టికల్స్‌పై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు పోలీసు ప్రజా సంబంధాల అధికారికి ఈ నెల 27వరకు వీటిని అందించాలని పేర్కొన్నారు. వివరాలకు సెల్ : 70139 23377 నంబర్‌ను సంప్రదించాని కోరారు.

డయేరియా నివారణ చర్యలు పాటించాలి

- డిప్యూటి డీఎంహెచ్ఓ నిరంజన్

చింతలపాలెం, అక్టోబర్ 16 : డయేరియా నివారణ చర్యలు తప్పక పాటించాలని డిప్యూటి డీఎంహెచ్ఓ నిరంజన్ అన్నారు. మండల కేంద్రంలోని పలు వీధులను బుధవారం ఆయన పరిశీలించారు. గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి మాట్లాడుతూ తాగునీరు, ఆహార పదార్థాలు కలుషితం కావడం వల్ల డయేరియా సోకుతుందన్నారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

వీధుల్లో పర్యటిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

ఆహారాన్ని వృథా చేయొద్దు : ఎంఈఓ సలీంషరీఫ్

కోదాడ రూరల్, అక్టోబర్ 16 : ఆహారాన్ని వృథా చేయొద్దని, సమతుల్య ఆహారంతో ఆరోగ్యవంతంగా జీవించాలని ఎంఈఓ సలీంషరీఫ్ అన్నారు. ప్రంపంచ ఆహార దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు సైదులు, వీరబ్రహ్మాచారి, కరుణ, జానకిరామ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ సలీంషరీఫ్

ఘనంగా జిల్లాస్థాయి కళోత్సవ్

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 16 : జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు బుధవారం జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ప్రారంభమయ్యాయి. రెండ్రోజుల పాటు సాగనున్న ఈ పోటీల్లో మొదటి రోజు 6 కళారూపాల పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఓకల్, ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్, క్లాసికల్, ఫోక్ డాన్స్, థియేటర్, విజువల్ ఆర్ట్స్, ట్రెడిషనల్ స్టోరీ టెల